# <u>పత్రికా ప్రకటన</u>

తేది.06.04.2018.

## <u>వివిధ రకాల చిల్లర నేరాలకు పాల్పడే నలుగురు పాత నేరస్థుల అరెస్ట్</u>

***వారి వద్ద నుండి బంగారం, యాక్టివా బైక్‌ను మరియు 30 వేలు విలువగల ఎలక్ట్రానిక్ వస్తువులు స్వాధీనం***

***విజయవాడ నగరంలోని వివిధ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మొత్తం-5 దొంగతనం కేసులు***

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు పాత నేరస్తులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలు మరియు వివిధ రకాల నేరాలకు పాల్పడే నేరస్తులపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ నేపధ్యంలో ది.06.04.2018న విజయవాడ సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు విజయవాడ గవర్నర్‌పేట ఎన్.టి.ఆర్ కాంప్లెక్స్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న నలుగురు పాత నేరస్థులను అదుపులోకి తీసుకుని విచారించడం జరిగింది. విచారణలో నిందితులు ఇబ్రహీంపట్నం, భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో తలుపులు తెరిచి ఉన్న ఇళ్ళలోకి ప్రవేశించి దొంగతనానికి పాల్పడినట్లు వెల్లడి కావడంతో వారిని అరెస్ట్ చేసి దొంగిలించిన బంగారుపు వస్తువులు, యాక్టివా బైక్‌ను మరియు రూ.30 వేలు విలువ కలిగిన ఎలక్ట్రానిక్ వస్తువులు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

### <u>అరెస్ట్ చేసిన నిందితుల వివరాలు :</u>

1) విజయవాడ, భవానీపురంకు చెందిన రాయి బాజీ(19)
2) విజయవాడ, భవానీపురంకు చెందిన షేక్ సుభానీ అలియాస్ చోర్ సుభానీ(19)
3) విజయవాడ, భవానీపురంకు చెందిన పాలపర్తి వంశీ కృష్ణ (20)
4) విజయవాడ, భవానీపురంకు చెందిన ఇనగంటి సాయి నవీన్ (20)

విచారణలో... పై నిందితులు నలుగురు స్నేహితులు వీరు చిన్నతనం నుండి చెడు వ్యసనాలకు బానిసై తేలికగా డబ్బులు సంపాదించి దాని ద్వారా వచ్చే సంపాదనతో వారి వ్యసనాలను తీర్చుకోవాలని దొంగతనాలకు పాల్పడ్డారు. గతంలో భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో వివిధ రకాల నేరాలకు చేసి ఆరెస్టు కాబడి జైలుకు వెళ్ళి బెయిల్‌పై బయటకు వచ్చిన తరువాత వీరు వారి వ్యసనాలను తీర్చుకొను నిమిత్తం వారి పాత ప్రవృత్తిని మానక మరలా దొంగతనాలు చేయడం ప్రారంభించినారు. ఈ క్రమంలో వీరు ఇబ్రహీంపట్నం పోలీస్‌స్టేషన్ పరిధిలో-2, భవానీపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో-1, పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో-1 మొత్తం-5 నేరాలను వీరు రాత్రి మరియు పగటి సమయంలో తిరుగుతూ తలుపులు తెరచి ఉన్న ఇళ్ళలోకి ప్రవేసించి ఇంటిలోని బంగారు వస్తువులు, సెల్‌ఫోన్, ట్యాబ్ మరయు యాక్టివా మోటారు సైకిల్‌ను దొంగిలించడం జరిగింది.

ఈ క్రమంలో భాదితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసులు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సిసిఎస్ పోలీసు వారికి పంపడం జరిగింది.

ఈ నేపథ్యంలో ది.06.04.2018న గవర్నర్‌పేట, ఎన్.టి.ఆర్ కాంప్లెక్స్ సమీపంలో అనుమానాస్పదంగా సంచరిస్తున నలుగురు నిందుతులను అరెస్టు చేసి వారి వద్దనుండి 30 గ్రాముల బంగారం, యాక్టివా బైక్ మరియు రూ.30 వేలు విలువ కలిగిన ఎలక్ట్రానిక్ వస్తువులు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

--xx--